ఇండ్ల మధ్య కోళ్ల ఫారం

- తీవ్ర దుర్వాసనతో శ్రీనగర్ కాలనీ వాసులు సతమతం
- స్థానికుల ఫిర్యాదులు పట్టని అధికారులు
- షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులిపేలిసుకుంటున్న వైనం

కోల్‌సిటీ, ఫిబ్రవరి 23: ఊరవతల కోళ్ల ఫారం ఉంటేనే...అటుగా వెళ్లాలంటేనే ముక్కు మూసుకొని వెళ్తుంటాం. అలాంటిది రామగుండం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ వాసులు నిత్యం అదే కోళ్ల ఫారం మధ్యన ఉండలేక... దుర్వాసన భరించలేక నరక యాతన అనుభవిస్తున్నారు. ఇటీవల కాలంగా బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తుందన్న ప్రచారంతో అక్కడి ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు. కోళ్లకు ప్రాణాంతక వైరస్ విజృంభిస్తే తమ పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు. ఇదే కోళ్ల ఫారంపై ఏడాది కాలంగా కలెక్టర్‌తోపాటు రామగుండం నగర పాలక సంస్థ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు స్థానికులు అనేక సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ఒకవేళ అధికారులు తనిఖీకి వచ్చిన సమయంలో మాత్రం కోళ్లను అక్కడ నుంచి తరలించి, అధికారులు వెళ్లాక మళ్లీ ఫారంలో కోళ్లను తీసుకు వచ్చి ఉంచుతున్నట్లు తెలిసింది. ఆ కోళ్ల ఫారం నుంచి నిత్యం వస్తున్న దుర్వాసనతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులతో సతమతం అవుతున్నారు. పోనీ ఇళ్లను ఖాళీ చేద్దామంటే రూ.లక్షలు ధారపోసి కష్టపడి కట్టుకున్న ఇళ్లను అమ్ముకొని ఎక్కడికి వెళ్లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కోళ్ల ఫారం తరలించాలని మొక్కుబడిగా నోటీసు జారీ చేశారే తప్ప.. శాశ్వత చర్యలకు ఉపక్రమించడం లేదు. స్థానికుల ఫిర్యాదుతో ఇటీవల నగర పాలక సంస్థ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కలిసి సందర్శించగా, ఆ సమయంలో ఫారంలో కోళ్లు అమ్మకాలు పూర్తి కావడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ కోళ్లు పెంచుతుండడంతో అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవల కోళ్లకు హైపాతోజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లుయెంజా (హెచ్‌పీఏఐ) అనే ప్రాణాంతక వైరస్ సోకుతుందన్న నేపథ్యంలో తమ ఇళ్ల మధ్యలో ఉన్న కోళ్ల ఫారం వల్ల తమకేమైనా జరుగుతుందా? అని భయపడుతున్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పందించి చర్యలు తీసుకోవాలని శ్రీనగర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

శ్రీనగర్ కాలనీలో ఇళ్ల మధ్యలో ఉన్న కోళ్ల ఫారం

నోటీసులు పంపించాం...

ఈ విషయమై రామగుండం రీజనల్ కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ భిక్షపతిని వివరణ కోరగా, స్థానికుల ఫిర్యాదు ఆధారంగా తాము క్షేత్ర స్థాయిలో వెళ్లి విచారణ జరిపి గత అక్టోబర్‌లో సదరు పౌల్ట్రీ ఫాం నిర్వాహకులకు షోకాజ్ నోటీసు పంపించామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే.అరుణ శ్రీని వివరణ అడగ్గా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి కోళ్ల ఫారం వల్ల ఆ కాలనీ ప్రజలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని నివేదికలు అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏదిఏమైనా ఈ కోళ్ల ఫారం సమస్య నుంచి తమను గట్టెక్కించాలని కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.

శివ కల్యాణానికి వేళాయె

- ఉత్సవాలకు ముస్తాబైన రాగినేడు నాగలింగేశ్వర స్వామి దేవాలయం
- 26న పార్వతి పరమేశ్వర కల్యాణం

రాగినేడు నాగలింగేశ్వర స్వామి దేవాలయం

పెద్దపల్లి/పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి23: రాగినేడులోని శ్రీ స్వయంభూ నాగలింగేశ్వర స్వామి ఆలయం శివ కల్యాణానికి ముస్తాబైంది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వారి అనుబంధ దేవాలయంలో శ్రీ పార్వతి పరమేశ్వర కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించేందకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. రాగినేడులో రావిచెట్టు, వేప నీడలో స్వయంభూ నాగలింగేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. తెలంగాణతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చి నాగలింగేశ్వర స్వామిని దర్శించుకుంటారు. చెట్టు నీడలో వెలిసిన నాగలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దేవదాయ ధర్మాదాయ శాఖ నుంచి ప్రత్యేక రూ. 50 లక్షలు కేటాయించారు. అప్పటి రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, పలువురు దాతల సాకారంతో అద్భుతమైన ఆలయం రూపుదిద్దుకుంది.

చెట్టు కింది శివయ్యగా..

మూడు దశాబ్దాల క్రితం పోతరాజుల భూమయ్య, లక్ష్మయ్య పొలం దున్నతుండగా శివ లింగం కనిపించింది. ఊరు ఊరంతా తరలి వచ్చి స్వయంభువుగా వెలిసిన శివలింగాన్ని చూసి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ప్రత్యేక పూజలతో సమీపంలోని రావి, వేప చెట్ట కింద ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి చెట్టు కింది శివయ్యగా పూజలందుకున్నారు.

పట్టించుకోని టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాగినేడు దేవాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని స్థానిక నాయకులు అప్పటి టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు అనేక సార్లు విన్నవించనా పట్టించుకోలేదు. రాష్ట్రం సిద్ధించాక అప్పటి సీఎం కేసీఆర్ దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. అప్పటి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ కోలేటి దామోదర్ కేసీఆర్ దృష్టికి తీసుకవెళ్లారు. దీంతో కేసీఆర్ ప్రత్యేకంగా రూ. 50 లక్షలు మంజూ రు చేశారు. దామోదర్ తన పూర్వీకలు ఊరని, తన ఊరు మీద మమకారంతో స్థానిక సహాయంతో విరాళాలు సేకరించి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు.

ముస్తాబైన రాగినేడు శివాలయం..

మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 25, 26న రెండు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, అలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. 25న అఖండ దీపారాధనతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

తెలంగాణ తొలి సీఎం ప్రత్యేక చొరవతో దేవాలయం అభివృద్ధి

తెలంగాణ రాష్ట్రం రాక ముందు రాగినేడులో స్వయంభువు వెలిసిన శివయ్యకు చెట్టు కిందనే ఉండే. మా పూర్వీకులది ఇదే గ్రామం. స్వగ్రామం మీద మమకారంతో స్వయంభువు వెలిసిన నాగేలింగేశ్వర స్వామికి ఆలయం నిర్మించాలని బలంగా మనస్సులో సంకల్పించుకొని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దృష్టికి తీసకవెళ్లిన. సీఎం వెంటనే స్పందించి రూ. 50 లక్షల నిధులు కేటాయించారు. తన వంతుగా ఆర్థిక సాకారం అందించి, పలువురు నుంచి విరాళాలు సేకరించి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించటం సంతోషంగా ఉంది. ఈనెల 25, 26న రెండు రోజుల పాటు నిర్వహించే మహా శివరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులు సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేశాం.

కోలేటి దామోదర్, మాజీ చైర్మన్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని, ఫిబ్రవరి 23: విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకుం టూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం రాత్రి కలెక్టర్ మంథనిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల(బాలురు)లో బస చేశారు. గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ ము ఖాముఖి మాట్లాడారు. గురుకులంలో అం దిస్తున్న భో జనం నాణ్యత, విద్య, ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకులంలో మరమ్మత్తు పనుల మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి ఆయన భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం అక్కడే వి ద్యార్థులతో కలిసి నిద్ర పోయారు. అంతకు ముందు మంథనిలోని ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేశారు. డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడంతో పాటు రోగులతో మాట్లా డి వారికి అందుతున్న సేవలను అడి గి తెలుసుకున్నారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

మంథని ప్రభుత్వ దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

నేటి ప్రజావాణి రద్దు

పెద్దపల్లి, ఫిబ్రవరి 23: జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అధికారులు ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావద్దని విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతంగా గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష

మల్లాపూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో గంగయ్య

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 23 : జిల్లాలోని ఎస్సీ, బీసీ, జనరల్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ఐదో తరగతిలో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) ప్రశాంతంగా జరిగినట్లు పెద్దపల్లి ఆర్డీవో, పరీక్షల నోడల్ అధికారి గంగయ్య తెలిపారు. అలాగే ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో 6వ నుంచి 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల(బ్యాక్‌లాగ్)లో ప్రవేశాల కోసం విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తం 3881 మందిగాను 3761 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. విద్యార్థుల హాజరుశాతం 96.91 నమోదైనట్లు చెప్పారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పది పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. మల్లాపూర్‌లోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయ కేంద్రాన్ని ఆర్డీవో గంగయ్య తనిఖీ చేసి, పరీక్ష సరళిని పరిశీలించారు.

25న బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

గోదావరిఖని, ఫిబ్రవరి 23: ఈ నెల 25 న మార్కండయకాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్టీ భవిష్యత్ కార్యచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. నియోకవర్గంలోని మాజీలు జీడీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ సభ్యులు, ప్యాక్స్ కమిటీ సభ్యులు, మండల, పట్టణ నాయకులు, కార్యర్తలు, ఉద్యమకారులు ఉదయం 10గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి23: మండలంలోని పెద్దరాత్‌పల్లి లో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్‌ప్లాంట్‌ను ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. గ్రామస్తులు వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్యగౌడ్, నాయకులు గాజనవేన సదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాపర్ వైరు దొంగల అరెస్ట్

అంతర్గాం, ఫిబ్రవరి 23ః రైతుల వ్యవసాయ పంటల వద్ద సాగునీటి కోసం అమర్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్ వైరు దొంగిలిస్తున్న ముఠాను ఆదివారం అరెస్టు చేసినట్లు అంతర్గాం ఎస్.ఐ వెంకటస్వామి తెలిపారు. మండలంలోని ఎల్లంపల్లి గ్రామ శివారులో గల ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులో నుంచి రాగి తీగ దొంగిలించారని ట్రాన్స్‌కో ఏఈ ఆసాశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో ఎస్.ఐ వెంకటస్వామి నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేసి దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్ మండలం దేవునిపల్లి కి చెందిన సిరిగిరి అంజన్న (19) అనే యువకుడు మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి జల్సాల కోసం రైతుల పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పగులగొట్టి అందులోని కాపర్ వైరు దొంగిలించి మంచిర్యాలకు చెందిన స్క్రాప్ వ్యాపారి వారణాసి వంశీ వద్ద విక్రయించారని తెలిపారు. ఈమేరకు వీరిని అరెస్టు చేసి 25 కిలోల కాపర్ వైరు, రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరిలంచినట్లు తెలిపారు. కాగా, నిందితులపై ఇదివరకు ఎన్టీపీసీ, మంథని, బసంత్‌నగర్, వెల్గటూరు, గొల్లపల్లి, ధర్మపురి పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 14 కేసులు నమోదై ఉన్నట్లు ఎస్.ఐ వెంకటస్వామి తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు

జూలపల్లి, ఫిబ్రవరి 23 ః ఎమ్మెల్సీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారు. ఈ నెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల దాకా పోలింగ్ కొనసాగుతుంది. మండలం వ్యాప్తంగా 1196 మంది పట్టభద్రులు, 12 మంది ఉపాధ్యాయులు ఓటర్లున్నారు. వివిధ గ్రామాల నుంచి ఓటర్లు తరలి వచ్చి తమ ఓటు హుక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ స్వర్ణ, డీటీ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున వివిధ రాజకీయ పార్టీల నేతలు, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

నేత్రదానం

ఓదెల, ఫిబ్రవరి 23: ఓదెల గ్రామానికి చెందిన గోపతి లింగయ్య మృతి చెందగా, అతని కళ్లను కుటుంబీకులు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్‌కు మృతుడి కళ్లను దానం చేశారు. ఇందుకు ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారికి ఆ కుటుంబాన్ని అభినందించారు. మృతి చెందిన వారి కళ్లను దానం చేయడం వలన ఇద్దరు అంధులకు చూపు ప్రసాధించిన వారవుతారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ యూత్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

ఓదెల, ఫిబ్రవరి 23: మడక గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు మ్యాడ గోని శ్రీకాంత్‌గౌడ్ తండ్రి శంకరయ్య మృతి చెందాడు. ఆదివారం ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు, బీఆర్ఎస్ నాయకులు ఐరెడ్డి వెంకటరెడ్డి, దాసరి ఉష, ఆకుల మహేందర్, గుండేటి ఐలయ్య తదితరులు పరామర్శించారు.

హ్యాండ్ రైటింగ్ పోటీలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

మంథని : అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు

మంథని, ఫిబ్రవరి 23: స్థానిక కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు హ్యాండ్ రైటింగ్ పోటీలో విద్యార్థులు ప్రతిభకనబర్చారు. అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ని 45 పాఠశాలలకు చెంది 50వేల విద్యార్థులకు పోటీలు నిర్వహించగా కృష్ణవేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టి. పూజ శ్రీ స్టేట్‌లో మొదటి బహుమతి, అదే పాఠశాలలో చదువుతున్న శ్రీహిత, హాసిని, రిషిత, దేవాన్స్‌లు స్టేట్ లెవల్ అవార్డులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, ఉస్మానియా యూనివర్సిటీ సివిల్ ఇంజనీర్ ప్రొఫెసర్ డాక్టర్ రమేశ్ రెడ్డి అభినందించి బహుమతులు అందజేశారు.

వాసవ్య విద్యార్థులకు..

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 23: అక్షర హ్యాండ్‌రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి చేతిరాత పోటీల్లో గోదావరిఖని వాసవ్య విద్యాలయంకు చెందిన 9 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి బహుమతులను అందుకున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విభాగంలో బహుమతులు అందుకోవడంపై పాఠశాల డైరెక్టర్ బండి విక్రమ్ వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సింగరేణి ఏపీఏ జీఎంగా బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన జీఎంను సన్మానిస్తున్న సంస్థ డైరెక్టర్

రామగిరి, ఫిబ్రవరి 23ః సింగరేణి ఏపీఏ ఏరియా జనరల్ మజ్దూర్‌గా కొలిపాక నాగేశ్వరరావు ఆదివారం సంస్థ డైరెక్టర్ (పీపీ) కే వెంకటేశ్వర్లు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌తోపాటు ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. డైరెక్టర్ మాట్లాడుతూ లాంగ్‌వాల్ గనిలో పని చేసే అధికారులు, ఉద్యోగులు సమష్టి కృషితో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని అందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఇంజనీర్ యాదయ్య, ఎస్ఓటు జీఎం గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ప్రాజెక్టు ఇంజనీర్ రఘురాం, మేనేజర్ జనార్దన్, అధికారులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి సాయం

ధర్మారం,ఫిబ్రవరి23: పైడిచింతలపల్లి గ్రామానికి చెందిన సిరిచిట్టి స్వరూప అనే నిరుపేద యువతికి నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. స్వరూపకు రమేశ్ అనే వ్యక్తితో వివాహం నిశ్చయమైంది. కాగా ఆమెది నిరుపేద కుటుంబం కావటంతో పలువురు దాతలు ఆర్థిక సాయం అందజేశారు.ఆదివారం ఆమె వివాహం జరుగగా, బలరాంరెడ్డి గ్రామానికి వెళ్లి తనవంతుగా రూ.5 వేలు అందజేశారు. ఇక్కడ ఆయన వెంట నాయకులు పాక వెంకటేశం,శివ తదితరులు ఉన్నారు.

చెత్త కుప్పలను తొలగించండి

పేరుకుపోయిన చెత్త

గోదావరిఖని, ఫిబ్రవరి 23: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే 1 ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెత్త కుప్పలను తొలగించాలని సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్‌కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా డంప్ చేసిన చెత్తకుప్పలను తొలగించడం లేదన్నారు. దీంతో చికెన్, ఇతర వ్యర్థాలతో పెరుకుపోయిన చెత్తతో దారిమీదుగా వెళ్తున్న ప్రజలకు దుర్వాసన వెదజల్లుతోందని వెంటనే సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

డీఏవో దోమ ఆదిరెడ్డి

పెద్దపల్లి, ఫిబ్రవరి23: జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని డీఏవో దోమ ఆదిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2,450 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. యాసంగి సీజన్ సాగువిస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమగుతుందని ప్రణాళికలు తయారు చేయగా జిల్లా ఇప్పటి వరకు 33, 201 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, డీసీఎంఎస్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

యూరియా నిల్వలు

పెద్దపల్లి, ఫిబ్రవరి23: జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని డీఏవో దోమ ఆదిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2,450 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు

యూరియా నిల్వలు

పెద్దపల్లి, ఫిబ్రవరి23: జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని డీఏవో దోమ ఆదిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2,450 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రామగుండం శాఖ- 20139, రామగుండల్-505209
స్వాధీనతా ప్రకటన
{రూల్ 8(1)} (స్థిరాస్తి కొరకు)
దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత **శ్రీమతి దేవరకొండ కరుణ కుమారి భర్త ఎమ్.వంశీ విద్యానంద్,** ఇం.నెం.21-2-108/4, మార్కండేయ కాలనీ, గోదావరిఖని-505209, అకౌంట్ నెం.41675195220 H/L, 41685778134 సురక్ష వారికి 12-08-2024 **తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 12-08-2024 నాటికి **రూ. 38,53,242/- (ముప్పై ఎనిమిది లక్షల యాభై మూడు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) మరియు** 13.08.2024 **నుండి వడ్డీ మరియు ఖర్చులను** తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు. రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 18-02-2025న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 18-02-2025 నాటికి **రూ. 37,94,072/- (ముప్పై ఏడు లక్షల తొంబై నాలుగు వేల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు వ్యయాలు,** ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ
మార్కండేయ కాలనీ లొకాలిటీ, గోదావరిఖని జనగాం రెవెన్యూ గ్రామం, మున్సిపల్ కార్పొరేషన్ రామగుండం, మండల పరిషత్ రామగుండం, పెద్దపల్లి జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధి, పెద్దపల్లి సబ్